వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఉత్సవంలో పాల్గొన్న నాయకులు, భక్తులు

కడ్తాల్, మార్చి 9: మండల కేంద్రంతోపాటు మైసిగండి, ఏక్వాయిపల్లి, చల్లంపల్లి, రావిచేడ్ గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా ఆలయాల్లో భజన మండలి వారిచే భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయాల్లో రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అదే విధంగా ఏక్వాయిపల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంలో విజయమ్మ-సర్వేశ్వర్, జ్యోతి-రమేశ్, అమరావతి-అంజయ్య దంపతులు పార్వతీపరమేశ్వరుల కల్యాణాన్ని నిర్వహించగా, పుస్తె మెట్టెలను కృష్ణమూర్తి అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

కడ్తాల్: మైసిగండి గ్రామంలో భక్తులకు తాళిబొట్టు చూయిస్తున్న అర్చకుడు

కడ్తాల్: మండల కేంద్రంలో ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఆలయ ఈవో స్నేహలత, ట్రస్టీ శిరోలీపంతూనాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్, నాయకులు లింగప్ప, సర్వేశ్వర్, భాస్కర్‌రెడ్డి, శ్రీను, శరణుబసప్ప, రమేశ్‌అయ్యగారు, నేతి మల్లేశ్, ఈశ్వరప్ప, మల్లికార్జున్, ప్రభులింగం, వెంకటేశ్, సాంబయ్య, భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, రాఘవేందర్, రాజు, వినోద్, శేఖర్, రవి, శివశంకర్, మహేశ్, శ్రీనివాస్‌గుప్తా, అర్చకులు వెంకటేశ్వరశర్మ, రామశర్మ, కృష్ణమూర్తి, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలో జరిగిన కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

మంచాల : మండలంలోని ఆరుట్ల, తాళ్లపల్లిగూడతోపాటు పలు గ్రామాల్లోని శివాలయాల్లో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం ఆది దంపతులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తాళ్లపల్లిగూడ గ్రామంలో వీఆర్‌వన్ ఫాం డేషన్ సభ్యులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేయించిన రథోత్సవాన్ని ఆలయ కమిటీకి అప్పగించారు. ఆ రథోత్సవంలో శివపార్వతుల విగ్రహాలను ఉంచి గ్రామంలో ఊరేగించగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలోని పలు శివాలయాల్లో శుక్రవారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పెద్దఅంబర్‌పేటలోని ఉమాచంద్రమౌళేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా జరిపారు. తట్టిఅన్నారంలోని శ్రీలలితాభువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వా మి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా అర్చకులు జరిపించారు. అంతకుముందు ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మంచాల : ఆరుట్లలో శివపార్వతుల కల్యాణం అనంతరం స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

పెద్దఅంబర్‌పేట : కల్యాణానికి హాజరైన భక్తులు

ఆలయంలో స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

ముగిసిన కాశీవిశ్వనాథుడి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్, మార్చి 9: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని ఆలయంలో కొలువైన కాశీవిశ్వనాథస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఆలయంలో వసంతోత్సవం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. బ్రహ్మోత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు అధికసంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. శుక్రవారం రాత్రి రథోత్సవం సందర్భంగా వివిధ రకాల పూలతో ముస్తాబు చేసిన తేరులో స్వామి వారిని ఉంచి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో స్నేహలత, తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, ట్రస్టీ శిరోలీపంతూనాయక్, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, నాయకులు సురేందర్‌రెడ్డి, మహేశ్, ఆలయ, అర్చక సిబ్బంది యాదగిరి స్వామి, రాములు, కృష్ణ, చంద్రయ్య, బోడి యానాయక్, దేవేందర్, రమాదేవి, వెంకటేశ్, రామకృష్ణ, వెంకటేశ్, మహేశ్, విజయ్, పార్థనాయక్, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

స్వామివారికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌రూరల్, మార్చి 9 : ఉత్తరరామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామి వారికి శనివారం రుద్ర హోమం, పూర్ణాహుతి వంటి పూజలు చేసినట్లు అర్చకులు తెలిపారు. ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామి వారి రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నాయకులు చెన్నయ్య, ఒగ్గుకిశోర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


పూజల్లో పాల్గొన్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు, భక్తులు

కడ్తాల్, మార్చి 9: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకొని సన్మార్గంలో నడవాలని తెలిపారు. అంతకుముందు గ్రామానికి చెందిన కంబాలపల్లి కల్పన-జగన్ దంపతులు ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు చేశారు. వారి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, శంకర్, చెన్నయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, లాయక్‌అలీ, నర్సింహ, బిచ్చానాయక్, జగన్, రాజాగౌడ్, లక్ష్మయ్య, పర్వతాలు, కృష్ణయ్య, కేశవులు, వెంకటేశ్, శ్రీరాములు, పాండు, లక్ష్మణ్, మురళి, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

చేవెళ్ల రూరల్, మార్చి 9 : క్రీడలు మానసిక ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. సీనియర్ నేషనల్ క్రీడాకారుడు బోడ అనిల్‌కుమార్ స్మారకార్థం ఐదో జిల్లాస్థాయి ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఐ హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ ఆడి నిర్వాహకులను, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటేశంగుప్తా, మధుసూదన్ గుప్తా, నాయకులు జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, ప్రతాపరెడ్డి, ఆర్గనైజర్స్ రాజు, సామెల్, వెంకటేశ్, సీమోను, రవి, మహేందర్, శ్రీహరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ లక్ష్మారెడ్డి

నిందితుడికి రిమాండ్

మొయినాబాద్, మార్చి 9: మద్యం మత్తులో ఇరువురు మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి మరో వ్యక్తి తలపై కర్రతో కొట్టి హత్య చేసిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎస్ రాజు సింగ్ (32) పదేళ్ల క్రితం శేరిలింగంపల్లిలోని చిత్రపురి కాలనీకి చెందిన సింగ్ దుర్గా భవానిని ప్రేమించి పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నారు. రాజుసింగ్ మణికొండలోని శ్రీనివాసులు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 5వ తేదీన రాత్రి రాజుసింగ్‌తో పాటు హనుమంత్, అభిషేక్‌కుమార్‌గౌడ్ అలియాస్ రాహుల్ కలిసి మొయినాబాద్‌లోని ఎన్కేపల్లిలో ఓ ఫామ్‌హౌస్‌కు వచ్చారు. అనంతరం రాజుసింగ్, అభిషేక్‌కుమార్‌గౌడ్ మద్యం సేవించిన తరువాత వారి ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో అభిషేక్‌కుమార్‌గౌడ్ మద్యం మత్తులో రాజుసింగ్ తలపై కర్రతో బలంగా కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం నగరంలోని నిమ్స్ దవాఖానకు తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ రాజుసింగ్ మృతి చెందాడు. దీంతో అభిషేక్‌కుమార్‌గౌడ్‌పై కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ఆమనగల్లు, మార్చి 9: చరికొండ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు ఆర్థికసాయం అందజేయాలని శనివారం శెట్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరి శెట్టి గోదాదేవిని యువక్రాంతి యువజన సంఘం సభ్యులు కోరారు. స్పందించిన ఎగిరిశెట్టి గోదాదేవి రూ.10వేల ఆర్థికసాయం యువక్రాంతి యువజన సంఘం సభ్యులకు ఆమె అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎగిరిశెట్టి సత్యం ఉన్నారు.

ఘనంగా మల్లన్న, గొల్లకేతమ్మల కల్యాణం

షాబాద్, మార్చి 9: షాబాద్ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలో మల్లన్న, గొల్లకేతమ్మల కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజు గ్రామంలో మల్లన్న, కేతమ్మ కల్యాణం నిర్వహిస్తారు. ఈ కల్యాణంలో దామర్లపల్లి, లింగారెడ్డిగూడ, సాయిరెడ్డిగూడ, నాందార్‌ఖాన్‌పేట్, పెద్దవేడు గ్రామాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మహిళలు బోనాల ఊరేగింపు చేపట్టారు. మధ్యాహ్నం 12గంటలకు వేదపండితుల ఆధ్వర్యంలో మల్లన్న, గొల్లకేతమ్మల కల్యాణం నిర్వహించారు. అనంతరం ఎడ్ల బండ్ల ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మంచాల, మార్చి 9 : మండలంలోని ఎల్లమ్మతండా గ్రామంలో వాటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచాల ఎంపీపీ నర్మద హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ సర్పంచ్ పద్మ, వాటర్ సంస్థ సభ్యులు కృష్ణ, అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంలో పాల్గొన్న వృద్ధులు, ఫౌండేషన్ సభ్యులు

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

పెద్దఅంబర్‌పేట : లక్ష్మారెడ్డిపాలెంలోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి.. వృద్ధులు, దివ్యాంగులకు న్యూట్రిషియన్ కిట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా వృద్ధులకు న్యూట్రిషియన్ కిట్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి, సామేల్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లమ్మతండాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ

మల్లన్న దేవాలయ నిర్మాణానికి విరాళం

షాబాద్, మార్చి 9: దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని దామర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బి.లింగం అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలోని మల్లన్న దేవాలయ నిర్మాణానికి రూ.1.50లక్షలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి దామర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మల్లన్న దేవాలయం పునర్నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు శంకరయ్య, సుధాకర్‌రెడ్డి, గోపాల్, దయాకర్‌చారి తదితరులున్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవాల్లో అన్నదానం

చేవెళ్లటౌన్, మార్చి 9: చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా దేవాలయ ప్రాంగణంలో కుంచం వీరమణి, ఊరెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ కుంచము పెంటయ్య, కుమారులు కుంచము శివకుమారు, శ్రావణ్‌కుమార్, నరేశ్, కుంచము కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి భీమ్‌భారత్, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాపురెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కుంచము కుటుంబ సభ్యులు శ్రీహరి, కృష్ణయ్య, రమేశ్, నర్సింహులు, చేవెళ్ల పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, ఊరెళ్ల గ్రామస్తులు యూసుఫ్, రాజ్, విష్ణు, శ్రీను ఉన్నారు.

పునరావాస కేంద్రానికి మతిస్థిమితంలేని యువకుడి తరలింపు

కడ్తాల్, మార్చి 9: మతిస్థిమితంలేని ఓ గుర్తు తెలియని యువకుడిని కడ్తాల్ గ్రామానికి చెందిన నాయకులు పోలీసులకు అప్పగించారు. పోలీసులు, నాయకుల కథనం ప్రకారం మండల కేంద్రంలో రెండు నెలలుగా మతిస్థిమితం సరిగ్గా లేని యువకుడు రోడ్ల వెంట తిరుగుతుండేవాడని తెలిపారు. అతడిని వివరాలు అడగగా తన పేరు మోహిత్ అని, ఊరు కల్యాణ్‌పూర్ అని తెలిపినట్లు పేర్కొన్నారు. కాగా, లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ శనివారం ఉదయం ఆ యువకుడి వివరాలు తెలుసుకొని అతడిని అనాథశ్రమంలో చేర్పించాలనే ఉద్దేశంతో ఎస్ఐ వరప్రసాద్‌కు అప్పగించిన వారు తెలిపారు. యువకుడితో ఎస్ఐ మాట్లాడగా తన పేరు మోహిత్, బీహార్‌లోని కల్యాణ్‌పూర్ తన గ్రామమని తెలిపాడు. వెంటనే ఎస్ఐ కల్యాణ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేసి యువకుడికి సంబంధించిన సమాచారం, వాట్సప్‌లో ఫొటోలు పంపించాడు. అనంతరం అతడిని హైదరాబాద్ నగరంలోని నాదర్‌గుల్ అనాథ ఆశ్రమానికి తరలించారు. వారి వెంట సత్యంయాదవ్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, వీరరాఘవులు, నర్సింహ తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం విక్రయిస్తే జైలుశిక్ష

పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్

ఆమనగల్లు, మార్చి 9: రేషన్ డీలర్ల నుంచి రేషన్‌బియ్యం కొనుగోలు చేసి అక్రమ దందాకు పాల్పడేవారికి జైలు శిక్ష ఖాయమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. రేషన్ సరుకులను వినియోగదారులకు సకాలంలో అందజేయాలని, లేకుంటే ఆ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మాచన రఘునందన్ పేర్కొన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో ఆయన పలు డీలర్ షాపులు, రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాచన రఘునందన్ మాట్లాడుతూ రేషన్‌దందాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.

ధరణి భూ సమస్యలు పరిష్కరిస్తాం

తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్, మార్చి 9 : ధరణి భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సురంగల్, తోలుకట్టా గ్రామాలకు సంబంధించి 65 దరకాస్తులు తహసీల్దార్ గౌతమ్‌కుమార్ పరిశీలించగా, మేడిపల్లి, మోత్కుపల్లి గ్రామాల్లో నాయబ్ తహసీల్దార్ వినోద్ దస్కు ఏర్పాటు చేసి 58 ధరణి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో భూ సమస్యల కోసం ధరణికి దరఖాస్తులు 2246 పెట్టుకున్నారని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలాంటి భూ సమస్యలు ఉన్నాయని తెలుసుకోవడంతో పాటు దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి 9 రోజుల పాటు 581 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని చెప్పారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే భూ సమస్యలకు సంబంధించి వివరాలతో కూడిన నివేదికను నివేదిస్తామని తెలిపారు. పెండింగ్ ఉంటే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ వినోద్, ఆర్ఐలు చంద్రమోహన్, రోజా, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, సిబ్బంది మహేందర్, అక్షయ్ పాల్గొన్నారు.